Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం, 12 ఆగష్టు 2024

పేజీలు: 04



## 16 అడుగులకు చేరిన పోచారం నీటి మట్టం.

నాగిరెడ్డిపేట్, అగస్టు 11, సూర్య మేజర్ న్యూస్.



నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టు నీటి మట్టం ఆదివారం 16 అడుగులకు చేరుకుంది. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు లోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టులో నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల తో లింగంపేట, గుండారం వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు లో నీటి మట్టం రోజు రోజు కు పెరుగుతున్నది. ఆదివారం వరకు ప్రాజెక్టులోకి 16 అడుగుల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు (1.820 టీఎంసీలు ) కు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 16 అడుగులు ( 1.143 టీఎంసీలు) నీరు వచ్చి చేరింది. ఆదివారం ప్రాజెక్టు లోకి 159 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తున్నట్టు ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు.




## క్రీడలు ఎరుగని క్రీడా ప్రాంగణాలు



- సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- అలంకారప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు

బిక్కనూర్, ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్

గత బిఅర్ఎస్ ప్రభుత్వం పల్లెలలో ఉండే యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. మండలంలో 18 గ్రామాలలో గత ప్రభుత్వం అట్టహాసంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. క్రీడాకారులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయకపోవడంతో పాటు కొన్ని గ్రామాలలో అటవీ ప్రాంతంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం వల్ల నిరుపయాంగంగా మారాయి. ఏ ఒక్క క్రీడా ప్రాంగణంలో కూడా ఆటలు ఆడక పోవడంతో పిచ్చి మొక్కలు, పొదలు మొలచి కనీసం కాలు పెట్టలేని స్థితికి చేరుకుంటున్నాయి. కొన్ని గ్రామాలలో పాఠశాలల బోర్డులు తొలగించి క్రీడా ప్రాంగణాల బోర్డులను ఏర్పాటు చేసి సరిపెట్టారు. సర్పంచుల పాలనలో అంతో ఇంతో అన్నట్టుగా క్రీడా ప్రాంగణాలు వినియోగంలో ఉండగా, ప్రత్యేక అధికారుల పాలనలో వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండలంలో 18 క్రీడా ప్రాంగణాలకు గాను మండల కేంద్రంతో పాటు మరో క్రీడా ప్రాంగణం మాత్రమే కొందరు క్రీడాకారులు వినియోగించుకుంటున్నారు. కొన్ని క్రీడా ప్రాంగణాలలో ఏర్పాటుచేసిన క్రీడా పరికరాలు దొంగలు ఎత్తుకుపోగా, మరికొన్నిచోట్ల క్రీడా పరికరాలు లేకపోవడంతో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలలో గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్లకు నిలిపేందుకు ఉపయోగిస్తున్నారు.

2

### బీర్కూర్ మండల కేంద్రంలో

## ఘనంగా గంప జాతర...

బీర్కూర్, అగస్టు 11, సూర్య మేజర్ న్యూస్.

బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు గంప జాతరను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. నైవేద్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గా వద్ద సమర్పించి ప్రజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. మాజీ ఎంపీపీ రఘు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఏటా ఈ పండగ నిర్వహిస్తామని వర్షాలు సమృద్ధిగా పడాలని, పిల్లా పాపలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ పండుగ జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవారి గంగారం, సందీప్, శశికాంత్, అరిఫ్, యామరాములు, మన్నాన్, కొరిమే రఘు తదితరులు పాల్గొన్నారు.




## బెదిరింపులకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు..



- డబ్బులు పంపకుంటే కాళ్లు తీస్తామని హెచ్చరిక.
- భయాందోళనలు వ్యక్తం చేస్తున్న బాధితులు..

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్.



సైబర్ నేరగాళ్లు రోజురోజుకు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు. పోలీసు యూనిఫామ్ ధరించి మోసాలకు పాల్పడడం గమనించదగ్గ విషయం. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం ల ద్వారా డబ్బులు కొట్టేసి సైబర్ నేరగాళ్లు ఏకంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు పంపకపోతే గల్ఫ్ దేశంలో ఉన్న మీ నాన్న కాళ్లు చేతులు తీసేస్తామంటూ హెచ్చరించడంతో బాధిత కుటుంబీకులు ఆందోళనకు గురవుతున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సంబంధం ఉన్న కుటుంబీకులకు వాట్సాప్ లలో మాట్లాడడం మెసేజ్ లు చేయడంతో అయోమయానికి గురవుతున్నారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన రాజన్న అనే వ్యక్తికి శనివారం వీడియో ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఫోన్ లిఫ్ట్ చేయడంతో పోలీస్ యూనిఫాం వేసుకున్న వ్యక్తి కనిపించాడు. వెంటనే మీ కూతురు ఎక్కడుందో నీకు తెలుసా..నీతో చివరిసారి ఎప్పుడు మాట్లాడింది అంటూ ప్రశ్నించాడు.

# క్రీడలు ఎరుగని క్రీడా ప్రాంగణాలు

( మొదటి పేజీ తరువాయి )

క్రీడా ప్రాంగణాలను పరిశీలించాల్సిన జిల్లా యువజన క్రీడల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తమ కేమీ పట్టనట్లు వ్యవ హరిస్తుండడంతో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి.



## వినియోగంలోకి తీసుకురావాలి

### పరుగు పందెం కోచ్ భరత్



గత ప్రభుత్వం క్రీడవిస్మరించడం కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల నిర్వహణను విస్మ రించడంతో నిరుపయోగంగా మారుతున్నా యని, చాలా గ్రామాలలో యువకులే ప్రైవేటు స్థలాలలో సొంత ఖర్చులతో పరికరాలను ఏర్పాటు చేసుకొని ఆడుతున్నారని, ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇప్పటి కైనా స్పందించి క్రీడా ప్రాంగణాలలో మౌలిక వసతులతో పాటు క్రీడాకారులకు ఉపయో గపడే సామాగ్రిని కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలని పరుగు పందెం కోచ్ భరత్ ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రంథాలయానికి 50వేల విరాళం

**సదాశివనగర్, ఆగస్టు 11. సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి (2005-2006) సం, చెందిన పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి, విద్యాసాగర్ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు నరసింహారావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు మంచి చేయాలని సంకల్పంతో విరాళం ఇచ్చి ఉదారత చాటారు. నేటి విద్యార్థులు రేపటి బావి పౌరులంటూ నాణ్యమైన విద్యతో పాటు విజ్ఞానం అర్జించి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. అమూల్యమైన సందేశం సూచనలు ఇస్తూ వివిధ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. వారికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.





# స్వగ్రామానికి చేరిన మృతదేహం

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 11**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన సుతారి ప్రభాకర్ బతుకు దెరువుకు గల్ఫ్ వెళ్ళగా జూన్ 23న మృతి చెందారు. నెల రోజుల తర్వాత ఆయన మృతదేహం స్వగ్రామానికి చేరడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహిం చారు. ఆయనకు కుమారులు లేకపోవడంతో కుమార్తె తలకొరివి పెట్టింది. ప్రభాకర్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు..

( మొదటి పేజీ తరువాయి )




దీంతో ఆందోళన గురైన రాజన్న వెంటనే కోలుకొని తన సమీపంలోనే ఉన్న కూతురు వద్దకు పరుగు పెట్టాడు. ఎదురుగా ఉన్న కూతుర్ని చూసి ఊపిరి పీల్చుకొని నా కూతురు ఇక్కడే ఉంది మాట్లాడతావా అంటూ ఫోన్ చూపించడంతో సైబర్ నేరగాడు కాల్ కట్ చేశాడు. అదేవిధంగా ఆర్మూర్ కు చెందిన రవి అనే వ్యక్తికి అదే ఫోన్ నెంబర్ నుండి వాట్సప్ కాల్ వచ్చింది. రాజన్న, రవి లు స్నేహితులు కావడంతో ఒకరికొకరు విషం చెప్పు కోవడంతో ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అనంతరం ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అంజలి, ప్రవీణ్ అనే వ్యక్తులకు ఉదయం ఫోన్ కాల్ వాట్సాప్ కాల్స్ వచ్చాయి. ప్రవీణ్ ఫోన్ నెట్వర్క్ లేకపోవడంతో రిసీవ్ చేసుకోలేక పోయాడు. వెంటనే గ్రామానికి అంజలి అనే అమ్మాయికి వాట్సాప్ కాల్ వచ్చింది. మీ నాన్న ను పోలీసులు డ్రగ్ కేసులో పట్టుకున్నారు అతని విడిపించాలంటే వెంటనే ఇండియా వి పదివేల రూపా యలు పంపించాలని డిమాండ్ చేశాడు. దీంతో భయానికి గురైన అంజలి ప్రస్తుతం నా వద్ద పదివేలు లేవు 5000 ఉన్నవి పంపిస్తానని సమాధానం ఇచ్చింది. దీంతో సైబర్ నేరగాడుమాట్లాడుతూ పదివేలు పంపించకుంటే కాళ్లు చేతులు తీసివేస్తామని హెచ్చ రించాడు. దీంతో మరింత భయానికి గురైన అంజలి 5000 పంపడానికి సిద్ధపడింది. వెంటనే పక్కింటి వారిని సంప్రదించి విషయం చెప్పగా గల్ఫ్ దేశంలో ఉన్న అంజలి తండ్రికి ఫోన్ చేయగా క్షేమంగా ఉన్నానని చెప్పాడు. కాగా సైబర్ నేరగాళ్ల పని అయి ఉంటుందని గ్రహించిన గ్రామస్తులు ఫోన్ లిఫ్ట్ చేయడం మానేశారు. సైబర్ నేరగాడు మెసేజ్ ల పై మెసేజ్లు చేసినప్పటికీ స్పందించకపోవడంతో సమస్య సద్దుమణిగింది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక దృశ్య సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 11**

ప్రముఖ వ్యాపారవేత్త బిబిపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని నిర్వహించిన నిర్వాహకులు తెలిపారు. బిబిపేట మండలం జన గామ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయ వంతమైంది. ఈ సందర్భంగా తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ., తన జన్మదినం సందర్భంగా రక్తదానం నిర్వహించిన శిబిరం ఏర్పాటు చేసిన యువకులను ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందరి కి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త ఐవిఎఫ్ సేవాదాల రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతల కుటుంబాలకు భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడు రక్తం అవసరమైన వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమా నమని రక్త దానం పట్ల ఉన్న అపోహలను విడనా డాలని అన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకొని రామిరెడ్డి పల్లెలో వాటర్ ప్లాంట్లను సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. అభిమానుల మధ్యలో కేక్ కట్ చేసిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, రవీందర్రెడ్డి, తిరుమల్ రెడ్డి,బాసెట్టి నాగేశ్వర్, భూమా గౌడ్ సుతారి, రమేష్,గాడి లింగం, వెంకటస్వామి, వెంకటరెడ్డి, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్, సలహాదారులు రమణ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మైపాల్, సాయికుమార్, స్వామి,శేఖర్, అనిల్, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# చేపూర్ గ్రామంలో 8 మందికి కుక్క కాటు.

- హుటాహుటిన చికిత్స కోసం తరలింపు..
- గ్రామంలో భయాందోళనలు....
- ఆర్మూర్ నిజామాబాద్ హాస్పిటల్స్ లో చికిత్స
- గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం.
- పట్టించుకోని సంబంధిత అధికారులు.









**ఆర్మూర్ ప్రతినిధి**
**ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్.**

కుక్క కాటు వల్ల అమాయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఉన్నత న్యాయస్థానాలు ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. రాష్ట్రంలో, దేశంలో కుక్కల బెడద రోజు రోజుకు అధికమవుతోంది. ఏదో ఒకచోట కుక్క కాటుకు అమాయకులు గురవుతూనే ఉన్నారు. వీధి కుక్కలను నివారించడంలో అటు సంబంధిత అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారనే చెప్పవచ్చు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఆదివారం సుమారు 8 మందికి పైగా కుక్క కాటుకు గురయ్యారు. ఈ ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గ్రామంలో పిచ్చి కక్కలు స్వైర విహారం చేసి ఎనిమిది మంది గ్రామస్తులను కాటు వేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హుటాహుటిన ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన వైద్య సిబ్బంది తీవ్రంగా గాయపడిన నలుగురిని నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి, తరలించారు. చేపూర్ గ్రామానికి చెందిన వేల్పుల నర్సయ్య, కల, పోసాని, లత, రాజ గంగారం, బట్టు లావణ్య, మరో ఇద్దరు కుక్క కాటుకు గురయ్యారు.వీధి కుక్కలు స్వైర విహారం చేసి బాధితుల శరీర భాగాలపై ఇష్టం వచ్చినట్లు కాటు వేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కుక్క కాటుకు గురైన బాధితులకు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చికిత్స చేస్తున్నారు. కాగా గ్రామంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువైందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై చాలా రోజుల నుంచి అధికారులకు, వీడిసి సభ్యులకు తెలిపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సతీష్ తదితరులు ఆరోపించారు. కుక్కల కార్డు వల్ల గ్రామంలో భయాందోళన వ్యక్తం అవుతున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. ఏదేమైనప్పటికీ సంబంధాలు అలసత్వం వీడి వీధి కుక్కలు పిచ్చి కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నికిత జరీన్ కు గ్రూప్ వన్ పోస్ట్...

## ఇంటి స్థలం కేటాయింపు

**భిక్కనూర్, ఆగస్టు 11, సూర్య మెజర్ న్యూస్**



ఉమ్మడి నిజామాబాద్ కు చెందిన బాక్సింగ్ క్రీడాకారిణి నికిత జరీన్ కు గ్రూప్ వన్ పోస్ట్ కేటాయించానున్నట్లు, అలాగే ఆమెకు హైదరాబాదులో 600 గజాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చెప్పారు. ఆదివారం నికిత జరీన్ ఆమె తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పారిస్ ఒలంపిక్ లో భారత తరఫున పాల్గొని తన శక్తి వంచన లేకుండా కృషి చేశానని, అంతర్జాతీయంగా ఉత్తమ ర్యాంకు క్రీడాకారుణ్యాలతో పోటీ పడ్డానని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ., ఒలంపిక్ లో పోరాటం చేసిన ఫలితం దక్కకపోయినా నిరుత్సాహానికి గురి కావద్దని భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి అంతర్జాతీయంగా రాణిస్తూ తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకు వస్తున్న నికిత జరీన్ కు కావలసిన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు.

# ఆటో డ్రైవర్ల హామీలు నెరవేర్చాలి..

## డిమాండ్ చేసిన ఏఐటియుసి నాయకులు

**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని మిలన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని చేసిన హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెట్టుకోవాలని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం పోరాటం చేసి సాధించుకుంటామని అన్నారు. గ్రామానికి ఇద్దరు చొప్పున 64 మందితో ఆర్మూర్ డివిజన్ నూతన కమిటీతో పాట 20 మంది యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బక్కన్న, సుభాష్, శ్రీనివాస్, గురు వయ్య, రమేష్, రాజేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం. జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్..

**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 11, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ తన స్వగృహంలో ఆదివారం **సూర్య మేజర్ న్యూస్** తో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ., అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో చేపట్టనున్న కుల గణన ఆలస్యం అవుతుందని నేపంతో స్థానిక సంస్థల ఎన్నికలను బీసీ రిజర్వేషన్లను పెంచకుండానే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ఆరోపించారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణలో గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పాల్గొన్నారు.



# మార గుడాడి రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సదాశివనగర్, ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తిర్మన్ పల్లి గ్రామంలో ఆదివారం మార గుడాడి రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా మారమహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మార తిరుపతి రెడ్డి, కార్యదర్శి మార నవీన్ రెడి, సహాయ కార్యదర్శి ఏనుగు రాజు, కోశాధికారి మార శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మార శ్రీనివాస్ రెడ్డి, సహాయ కోశాధికారి మార నర్సారెడ్డి, డైరెక్టర్ లు మార పెద్ద గంగా రెడ్డి, మార మోహన్ రెడ్డి, మార బాల్ రెడ్డి. మెయింటెనెన్స్ మార రమేష్ రెడ్డిలను ఎన్నుకున్నారు.



## వయనాడు వరద

## బాధితుల కోసం సహాయనిధి సేకరణ.

బోధన్, ఆగష్టు 11, సూర్య మేజర్ న్యూస్

బోధన్ మండలం పెంట కుర్దు, సాలూరు మండలం సాలంపాడు కల్దుర్కి, రాంపూర్, బండర్ పల్లి గ్రామలలో సిపిఐఎం పార్టీ, బోధన్ ఏరియా కమిటీ మరియు ఎన్ పీ ఆర్ డి బోధన్ ఏరియా కమిటీ కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో వయనాడులో వచ్చిన వరద బాధితుల సాహయ నిధి కోసం గ్రామాల్లో ఉన్న ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు, కార్మికులు వద్ద సాహయ నిధి సేకరించటం జరిగింది. సేకరించిన మొత్తాన్ని కేరళ వరద బాధితులకు పంపించడం జరిగింది. ప్రజలందరూ సాయనిధిని అందించి తోడ్పాటు అందించటం జరిగిందని, ఆ రకంగా దేశంలో ఎక్కడ ఎవరికి ఏమి జరిగినా స్పందించే గుణం ఉన్న ప్రజలు, ఉద్యోగులు కార్మికులు రైతులు, వ్యవసాయ కూలీలు, వికలాంగులు వారందరికి కూడా సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ మరియు ఎన్ పీ ఆర్ డి బోధన్ ఏరియా కమిటీ తరఫున ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం ఏరియా కమిటీ కార్యదర్శి ఏశాల గంగాధర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బోధన్ ఏరియా కార్యదర్శి గైని రాములు మరియు వివిధ రంగాల కార్యకర్తలు, రామ్ పటేల్, సాయినాథ్, చింటూ, ఎల్లయ్య, పోచవ్వ, భూమవ్వ, సావిత్రి, శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, గంగారెడ్డి రవికాంత్ రెడ్డి, గంగామణి, సంజీవ్ కుమార్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి

## 10 లక్షల ఆర్థిక సాయం అందించాలి.


ఎడపల్లి, ఆగస్టు 11, సూర్య మేజర్ న్యూస్

ఈనెల 8న జక్రాన్పల్లి మండలము అర్గుల్ గ్రామ రైతు కుంట రాజేష్ అప్పుల బాధ ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్ల ప్రభుత్వం మృతుని కుటుంబానికి 10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ ఆదివారం పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., సీఎం రేవంత్ రెడ్డి రైతు సమస్యలపై చిత్తశుద్ధితో కొందరికి రుణమాఫీ కాకపోవడం పట్ల,రైతులకు క్వింటాల్ ధర 500 బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రైతు భరోసా కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, సకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయలేని,రైతు కుంట రాజేష్ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మల్లేష్, సుదర్శన్, కాశ రవి, షేక్ నసీర్, చిన్న పోశెట్టి, హనుమాన్లు, సిద్ధ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట్, ఆగస్ట్,11, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని మాల్తుమ్మెద గ్రామ మాజీ సర్పంచ్ ఈటెల నారాయణ కుమారుని వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,మండల సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,మాల్తుమ్మెద గ్రామ మాజీ ఎంపిటిసి పుప్పాల నారాయణ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ గుంతల్లో పడిపోతున్నారు....

## స్పందించండి మహాప్రభో.......



ఎల్లారెడ్డి, ఆగస్ట్ 11, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలోవున్న పెద్ద మజీద్ పక్కన డ్రైనేజీ గుంతల పై కప్పు నిర్మించక అలాగే వదిలి వెయ్యడం తో రాత్రి సమయంలో అటుగా వెళ్లే వాహనాదారులు అందులో పడిగాయాల పాలవుతున్నారు. రాత్రి సమయంలో సోమార్పేట్, మౌలాన్ ఖేడ్ గ్రామాలకు వెళ్ళే వాహనదారులవారే కాకుండా, పట్టణ కేంద్రం కు చెందిన ద్విచక్ర వాహన దారులు పెద్ద మజిథ్ వద్ద వున్న చౌరస్తా (కూడలి) పక్కన ఉన్న గుంతలు వుండడం తో చాలా మంది గమనించకుండా వాహనాదారులు బైక్ తో పాటు అందులో పడిపోతుండటంతో గాయాలపాలైతున్నరని, చౌరస్తా చుట్టుపక్కల కాలనీలో వాసులు ఆరోపిస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఎన్నో ప్రమాదాలు జరిగిన ఎవరు పట్టించుకునే వారు లేకపోవడంతో ఎంతోమంది గాయపడ్డారు. ఎన్నో వాహనాలు అందులో కూరుకుపోతుండడంతో, అటుగా వెళ్లే వ్యక్తులు, స్థానికులు వారిని గమనించి వెంటనే బైక్ తో పాటు , బయటకు తీసిన సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. సంబంధితశాఖ అధికారులు స్పందించి అక్కడ ఉన్నగుంతల పై కప్పు నిర్మించాలని పలువురు కొరుతున్నారు.

## ప్రగతి నగర్ ను పకృతి నగర్ చేసుకుందాం

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి అర్బన్

సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 11



ప్రగతి నగర్ కాలనీని ప్రకృతి నగర్ గా మార్చుకుందామని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ప్రగతి నగర్ లో స్వచ్ఛధనం- పచ్చధనం కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ., స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు మానవ మనుగడకు జీవనాదారం అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను నాటాలని అలాగే పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని రక్షించాలని సూచించారు, కాలనీలో కుక్కల బేదద ఉందని చెప్పగా కుక్కల బెడద లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. పార్క్ డెవలప్మెంట్ విషయంలో ఎల్లవేళలా కాలనీవాసులకు మా వంతు సహాహ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, పట్టణ కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి,వనిత తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవకునికి అంతిమ వీడ్కోలు.

ఆర్మూర్ ప్రతినిధి

ఆగస్టు11, సూర్య మేజర్ న్యూస్



ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు పైపుల రాజారెడ్డి అంత్యక్రియలు ఆదివారం లాలన వృద్ధాశ్రమంలో జరిగాయి. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే లు వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లు హాజరై పార్థివదేహానిక నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాడే మోశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ భర్త అయ్యప్ప శ్రీనివాస్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాజారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.